విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 14 అక్టోబర్ 2024 8 పేజీలు

అదృష్టం ఎవరిని వరించేనో..!

- నేడు మద్యం షాపులకు లాటరీ
- ఒంగోలులో అంబేద్కర్ భవన్‌లో కార్యక్రమం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఈసీ
- ఉదయం 7.30 గంటల నుంచి లాటరీ ప్రక్రియ ప్రారంభం
- ఉత్కంఠగా ఎదురు చూస్తున్న దరఖాస్తుదారులు
- 171 షాపులకు గాను 3466 దరఖాస్తులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రైవేటు మద్యం షాపుల లైసెన్సు ప్రక్రియ నేడు ప్రారంభం కానుంది. ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేది వరకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిన విషయం విధితమే. సోమవారం ఉదయం 7.30 గంటల నుంచి ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో లాటరీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు షాపులు కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన అంబేద్కర్ భవన్‌లో చుట్టుపక్కల కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అపోహలకు తావులేకుండా కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా షాపులు కేటాయించేందుకు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో 171 మద్యం షాపులకు గాను 3466 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కో దరఖాస్తుకు రెండు లక్షలు డీడీ రూపంలో చెల్లించారు. సరాసరి ఒక్కో షాపుకు పది నుంచి 15 దరఖాస్తుల వరకు చేసుకున్నారు. సోమవారం ఉదయం 7.30 గంటల నుంచి లాటరీ ద్వారా షాపులు కేటాయించేందుకు ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ అన్సారియా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏర్పాట్లను పరిశీలించారు. మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయటానికి అవసరమైన లాటరీ ప్రక్రియను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహియుద్దీన్ చెప్పారు. జిల్లాలో 171 దుకాణాలకు గాను మొత్తం 3466 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో సోమవారం పారదర్శకంగా లాటరీ ప్రక్రియను నిర్వహిస్తామని, ఇందుకోసం రెండు కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒకటి, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో

మిగతా 2 లో ...

'ఉపాధి'లో అవినీతి

- సామాజిక తనిఖీలో బయటపడ్డ రూ.1.20 కోట్ల అవినీతి
- పంట కుంటల పనుల కొలతల్లో భారీ వ్యత్యాసం
- వైసీపీ హయాంలో ఉపాధి పనులపై విచారణ జరపాలి
- కలెక్టర్‌కు అందిన ఫిర్యాదులు
- ఉపాధి సిబ్బందిపై వేటుకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ఉపాధి ఏమో కానీ.. ఉపాధి హామీ ఉద్యోగుల పాలిట కల్పతరువుగా మారింది. పీసీపల్లి మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరం తనిఖీలలో భాగంగా రూ. 1.20 కోట్లు అవినీతి బట్టబయలైంది. మండలంలోని 18 పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో 571 పనులు చేపట్టారు. అందుకు రూ 12,26,65,055 కోట్లు ఖర్చు చేశారు.

2 లో

-విశాలాంధ్ర, పీసీపల్లి

భారీ వర్ష సూచన

అప్రమత్తమైన యంత్రాంగం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : దక్షిణ కోస్తా ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ముఖ్యంగా తీర ప్రాంత మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి, వివిధ శాఖలు సమన్వయంతో పని చేయటానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో ప్రత్యేక కంట్రోల్ రూమును అధికారులు ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, రోడ్లు భవనాలు, విద్యుత్, వైద్య శాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఈ కంట్రోల్ రూములో నిరంతరం విధులు నిర్వహిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న, జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు ఆదివారం కొత్తపట్నం మండలంలో పర్యటించారు. మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితిపై ఆరా తీశారు.

నేటి నుంచి జిల్లాలో పల్లె పండుగ

- 14 నుంచి 20 వరకు శంకుస్థాపన వారోత్సవాలు
- జిల్లాలో పంచాయతీ శాఖ ద్వారా రూ.76.66 కోట్లతో 670 పనులు
- ఉపాధి హామీ పథకం ద్వారా రూ.11.91 కోట్లతో 564 పనులు
- మరో 130 పనులకు అధికారికంగా ఆమోదం
- ప్రగతి వైపు పరుగులు తీయనున్న పల్లెలు
- గ్రామాల్లో అట్టహాసంగా వేడుకల ఏర్పాట్లు
- పల్లె పండుగకు సర్వం సిద్ధం : కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాలకు జిల్లాలో సర్వం సిద్ధమైంది. దీని అమలుకు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆధ్వర్యంలో జిల్లా అధికార బృందం ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. గ్రామ సభలలో వచ్చిన ప్రతిపాదనలకు సంబంధించి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రూ.76.66 కోట్ల విలువైన 670 పనులకు ఆమోదం తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.11.91 కోట్లతో 564 పనులు చేయనున్నారు. వీటితో పాటు 130 పనులకు అధికారకంగా కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ పనులను జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీలలో నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభించాలని సూచించారు. దీంతో అధికారులు సర్వం సిద్ధం చేశారు. పల్లె పండుగను అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పల్లె పండుగ పేరిట రహదారుల శంకుస్థాపన వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఆగస్టు 23న జిల్లాలో ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేశారు. ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పనిని కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించనున్నారు.

- గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాల్లోనే ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. పని కోరిన 15 రోజుల్లో పనిని పొందే హక్కు కల్పించాల్సి ఉంది. నివాస గృహానికి ఐదు కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉంటే రోజు కూలీకి అదనంగా 10 శాతం వేతనం ఇవ్వాలి. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో వేతన జీవులు మరణించినా, లేదా పూర్తి అంగ వైకల్యానికి గురైనా ఆ కుటుంబానికి నష్ట పరిహారం అందించాలి. ఆగస్టు 23న జిల్లాలో ఒకే రోజున నిర్వహించిన గ్రామ సభ్లో తీర్మానించిన పనులన్నింటినీ పూర్తి చేయాలి. గ్రామాల్లో మరింత పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం, పెంచేందుకు పనులను అందరూ కలిసి పండుగ వాతావరణంలో భూమి పూజ చేయాలి. సిమెంట్

మిగతా 2 లో ...

కేజీబీవీలో బోధనేతర సిబ్బంది దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక రెండు కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనేతర సిబ్బంది పోస్టులకు ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలంటూ ఎంఈఓ ఎన్.సాంబశివరావు తెలిపారు. హెడ్ కుక్ 2, అసిస్టెంట్ కుక్ 4, చౌకీదార్ 1 పోస్టల కొరకు 18 నుండి 42 ఏళ్ళ వయస్సు గల స్థానిక మహిళా అభ్యర్థులే అర్హులని తెలిపారు. చౌకీదార్‌కు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 15వ తేదిలోగా విద్యార్హత, పుట్టిన తేది ధృవీకరణ పత్రాలను మండల విద్యాధికారి కార్యా లయంలో అందజేయాలని ఎంఈఓ తెలిపారు.

దంతాల శుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : దంతాలు పరిశుభ్రతగా ఉంటేనే ఆరోగ్యవంతంగా ఉంటామని ఎస్ఐ వేజెండ్ల అజయ్ బాబు పేర్కొన్నారు.

మండల కేంద్రమైన సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నందు ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లలిత మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాలను వారు ప్రారంభిం చారు. అజయ్ బాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడుకి మంచి వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో మనందరికీ అందు బాటులో ఏర్పరచడం ఈ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగింది. డెంటల్ సర్జన్లు నరేంద్ర, లలితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ప్రతినిధి యు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాలో పల్లె పండుగ

(మొదటిపేజీ తరువాయి)

బీటీ రోడ్లు, హార్టికల్చర్, ఫాంపాండ్స్, గోకులాలు, ట్రెంచ్‌లు తదితర పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు పల్లె పండుగలో నిర్వహించాలి. ప్రతి పంచాయతీలో ప్రజలకు కనిపించే విధంగా 2024-25 సంవత్సరం చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనులు వివరాలు తెలిపే సిటిజన్ నాలెడ్జ్ బోర్డులు ఏర్పాటు చేయాలి.

- పండుగ వాతావరణంలో పల్లె అభివృద్ధి పనులు
: కలెక్టర్ జె.వెంకటమురళి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో జయప్రదం చేసేందుకు సర్వ సిద్ధం చేశాం. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని పండుగ వాతావరణంలో ప్రారంభించనున్నాం. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను ఏర్పాటు చేయనున్నాం. పంచాయితీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించింది. దీంతో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పనిసరిగా పోర్టల్ లో నిక్షిప్తం చేయాలని అధికారులకు వివరించినట్లు తెలిపారు. గ్రౌండింగ్ చేసిన పనులన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు.

అదృష్టం ఎవరిని వరించేనో..!

(మొదటిపేజీ తరువాయి)

మరొకటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దరఖాస్తు దారులందరూ ఉదయం 7:30 గంటలకల్లా చేరుకోవాలని, ఉదయం 8 గంటలకు మొదటి డ్రా తీస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదివారం అంబేద్కర్ భవనాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎల్.ఈ.డీ. స్క్రీన్లు, సౌండ్ సిస్టం, వర్షం పడినా ఇబ్బంది లేకుండా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు, అర్జీదారులకు అవసరమైన సదుపాయాలు, జన సమూహాన్ని కట్టడి చేయటానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఏ. ఈ.ఎస్.లు డి.బాలయ్య, వై.వెంకటేష్, ఏ.జనార్దన్ రావు, ఎక్సైజ్ సి.ఐ.లు, ఎస్.ఐ.లు ఉన్నారు.

'ఉపాధి'లో అవినీతి

- సామాజిక తనిఖీలో రూ.1.20 కోట్ల అవినీతి
- పంట కుంటల పనుల కొలతల్లో భారీ వ్యత్యాసం
- వైసీపీ హయాంలో ఉపాధి పనులపై విచారణ జరపాలి
- కలెక్టర్‌కు అందిన ఫిర్యాదులు
- ఉపాధి సిబ్బందిపై వేటుకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎవరికి ఉపాధిని కల్పిస్తోందో తెలియడం లేదు కూలీలకు ఉపాధి దేవుడికిఎరుక కానీ.. ఉపాధి హామీ ఉద్యోగుల పాలిట కల్పతరువుగా మారింది. వివరాల్లోకి వెళితే పీసీపల్లి మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరం తనిఖీలలో భాగంగా రూ. 1.20 కోట్లు అవినీతి బట్టబయలైంది. మండలంలోని 18 పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో 571 పనులు చేపట్టారు. అందుకు రూ 12,26,65,055 కోట్లు ఖర్చు చేశారు. 18 పంచాయతీల్లో జరిగిన పనులకు సంబంధించి 16వ సామాజిక తనిఖీలో భాగంగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన పనులను పరిశీలించారు. ఈనెల 5వ తేదీన స్థానిక శ్రీ శక్తి భవనం ఆవరణంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా వేదికలో అధికారులే విస్తరపోయేలా జరిగిన అక్రమాలు వెలుగుచూశాయి. ప్రధానంగా పీసీపల్లి, వెంగలాయపల్లి చినవరిమడుగు, పెదఇర్లపాడు, మారెళ్ళ, మురుగమ్మి పంచాయతిలోని గ్రామాలలో ఎక్కువగా అవినీతి జరిగినట్లు గుర్తించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన డకౌట్ ఫాండ్లు ,కమ్యూనిటీ ఫాండ్లు ,చెక్ డాముల నిర్మాణాలలో కూలీలు చేసిన పనుల కంటే ఎక్కువగా కొలతలు చూపించి వేతనాల రూపంలో అధికంగా చెల్లించి నిధులు దుర్వినియోగం చేసినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. మారెళ్ళ గ్రామంలో వర్క్ ఐడి నెంబర్ 909518 లో 4461 క్యూబిక్ మీటర్లు కమ్యూనిటీ ఫాండ్లు తీసినట్లు చూపించారు. సామాజిక తనిఖీ బృందం పరిశీలనలో భాగంగా 2937 క్యూబిక్ మీటర్లు మాత్రమే పని చేసినట్లు గుర్తించారు. ఇదేవిధంగా ఆయా గ్రామాల్లో మరికొన్ని పనుల్లో అధికంగా కొలతలు వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆయా గ్రామాల్లో సుమారు రూ 1.20 కోట్ల మేర ప్రభుత్వ ధనం దుర్వినియోగమైనట్లు గుర్తించినట్లు సమాచారం. అంతేకాకుండా పలు గ్రామాల్లో కూలీల మాస్టర్లలో సంతకాలు వేలిముద్రలు లేకుండానే వేతనాలు చెల్లించినట్లు గుర్తించారు. మరి కొన్ని చోట్ల ఉపాధి హామీ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించినట్లు గుర్తించారు. ప్రతి పంచాయతీలోనూ తక్కువ పనులు చేసినప్పటికీ ఎక్కువ కొలతలు వేయించి నగదు డ్రా చేసినట్లు గుర్తించారు. పంటకుంటల తవ్వకాలకు సంబంధించిన కొలతల్లోనూ భారీగా వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా దంపతులకు వేరువేరుగా 100కు పైగా జాబ్ కార్డులు జారీ చేశారు. వివాహాలై వేరే గ్రామాలలో వెళ్లిన మహిళల పేర్లతోనూ మస్టర్లు వేసి నిధులు నొక్కేశారు. ఉద్యాన పంటలకు సంబంధించి ఖర్చు చేసిన నిధుల్లోనూ అక్రమాలు జరిగాయి. క్షేత్రస్థాయిలో పరిశీలించగా పలు గ్రామాల్లో పండ్ల తోటలు పెంచకుండానే బిల్లులు డ్రా చేసి ఉండడంతో అవినీతి ఏమేర జరిగిందో అర్థం అయిపోతుంది. గత ప్రభుత్వంలో వాలంటీర్లుగా పనిచేసిన కొంతమంది ఉపాధి హామీ పనుల్లో మాస్టర్లు వేయించుకొని వేతనం పొందారు. పలు గ్రామాల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ పరిధిలోని వాలంటీర్లు వారం రోజులు ఉపాధి పనికివెళ్లినట్లు మస్టర్లు వేయించుకున్నారు. ఒకవైపు ప్రభుత్వ వేతనం పొంది ఇటు ఉపాధి పనుల్లోనూ వేతనాలు తీసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది.

అవినీతికి పాల్పడిన అధికారులపై వేటుకు రంగం సిద్ధం

పీసీపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీలో రూ 1.20 కోట్లు పైగా అవినీతి జరగడంతో అవినీతికి పాల్పడిన అధికారులపై వేటు వేసేందుకు ఉన్నతాధికారులు సిద్ధమైనట్లు సమాచారం. ఉపాధి పనులలో భారీగా అక్రమాలు జరిగినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో సామాజిక తనిఖీలో వెల్లడైన నేపథ్యంలో అవినీతికి పాల్పడిన సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకునే దిశగా ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ దృష్టికి ఉపాధి హామీ పిడి తీసుకొని వెళ్ళినట్లు సమాచారం. సామాజిక తనిఖీ బృందం పూర్తిస్థాయిలో నివేదిక కలెక్టర్ కు అందజేయగానే అవినీతికి పాల్పడిన పీసీపల్లి ఉపాధి హామీ సిబ్బందిపై పూర్తిస్థాయిలో వేటుపడే అవకాశంఉందని మండలంలో చర్చ జరుగుతుంది. దీంతోపాటుగా వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిన ఉపాధి హామీ పనులపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. గత ఎడాది జరిగిన ఉపాధి హామీ పనులపై పూర్తిస్థాయిలో ఇంకా విచారణ జరిపితే ఉపాధి హామీ అధికారుల డొల్లతనం బయటపడుతుందని ప్రజలు కలెక్టర్ ను కోరుతున్నారు.

ఆయుధ పూజ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా శ్రేయస్సు కోసం పోలీసులు అహర్నిశలు కష్టపడి విధులు నిర్వహిస్తుంటారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం వాడే ఆయుధాలు, వాహనాలకు శనివారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ఎస్పీ సతీ సమేతంగా పాల్గొని పూజాలు నిర్వహించారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ రోజున ఆనవాయితీగా చేయు ఆయుధపూజను ప్రకాశం జిల్లా ఎస్పీ తెలుగు సంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ నిష్టతో, శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ అదికారులు, సిబ్బంది దినసరి చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలు, వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేసి ప్రకాశం జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది మరియు ప్రజలకు, యావన్మందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విధులు నిర్వహిం చాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు ఆయుధాలతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని, పోలీసు వ్యవస్థలో ప్రతీవ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే ప్రతీఏటా విజయదశమి సందర్భంగా ఆయుధపూజను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సఫలీకృతమవ్వాలని, జిల్లా పోలీసు శాఖ అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం ప్రకాశం జిల్లాలో ఎఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్సై లు ఓ.రవి కుమార్, శివ రామకృష్ణ ప్రసాద్ ఆర్ఐలుగా పదోన్నతి పొందిన సందర్బంగా జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతి పొందడం చాలా గొప్ప విషయమని, బాధ్యతను మరింత పెంచుతుందని, అంకితభావంతో పనిచేసి పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ హరిహర క్షేత్రంలో దసరా పార్వేట ఉత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : దసరా శ్రీ దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సంబరాలు అంబరాన్నంటాయి. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కన్నులపండువగా సాగాయి. శనివారం ఉదయం అమ్మవారు మహిషాసుర మర్దని, సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు,శ్రీ వాసవి అమ్మవారుగా దర్శనం ఇచ్చారు. క్షేత్రంలో వేంచేసిఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అర్చక స్వాములు విశేష పూజలు, అలంకరణలు, పంచామృత సుఘంద ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. దసరా నవరాత్రులు సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు అమ్మవారికి, స్వామి వార్లకు సారె సమర్పించారు. క్షేత్రంలో ఉన్న ఉత్సవ మూర్తులకు శిద్దా రాఘవరావు దంపతుకు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు విశేష పూజలు, గణపతి పూజ, క్షేత్ర వుత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. అనంతరం శమి వృక్ష పూజలు నిర్వహించారు. శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శనం అనే శ్లోకాన్ని చదువుతూ శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురగారావు దంపతులు జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఇలా చేయటం వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, శని దోషాలు పోతాయని భక్తుల నమ్మకం అని,విజయదశమి సందర్భంగా శమి వృక్ష చేస్తే అపరాజితాదేవి అనుగ్రహం కలుగుతుందని వేద పండితులు భక్తులకు తెలిపారు. విజయదశమి సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రంలో దసరా ఉత్సవాలు,పార్వేట వేడుకలు నిర్వహించారు, మహిళా భక్తుల భక్తీ పాటలు, సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణంతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి విజయదశమి సందర్భంగా సువాసినులకు పసుపు కుంకుమ, పూలు, రవికెలు, చీరలు, అందచేసారు. వివిధ ప్రాంతాల నుండి శ్రీ హరిహర క్షేత్రం విచ్చేసిన రామకృష్ణ శర్మ ఋత్వికులు చతుర్వేద పారాయణం వేద మంత్రాల ఘోషతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం ఋత్వికులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా పాండురంగారావు దంపతులకు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా సాయి బాబు, శిద్దా సురేష్ దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి కుమారాచార్యులు, హరిక్రిష్ణ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు,శ్రీమతి వేంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు వాహన సౌకర్యం, అల్పాహారం ఏర్పాటు చేశారు. శిద్దా వారి కుటుంబ సభ్యులు, చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలు కొణిజేటి సువర్ణ, చాట్ల సువర్చల,కూరపాటి ధనలక్ష్మి,చలువాది మాధవి, ఏ.అరుణ, గాధంశెట్టి లక్ష్మి భక్తులు పాల్గొన్నారు.

తోపుడు బండి బహూకరణ

విశాలాంధ్ర-రాచర్ల : విజయదశమి పండుగ సందర్భంగా రాచర్ల మండలం జనసేన మండల అధ్యక్షులు శ్రీ పుట్టా బాలకృష్ణ ఆధ్వర్యంలో అనుములపల్లె వంగవీటి మోహన రంగా సెంటర్ దగ్గర జనసేన పార్టీ తరఫున చిరు వ్యాపారం కొరకు తోపుడు బండిని శిరిగిరి రామ్మూర్తి మరియు వారి సతీమణి భాగ్యలక్ష్మి విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క మంచి కార్యక్రమంలో అనుములపల్లె గ్రామ సర్పంచ్ శిరిగిరి రమేష్ గ్రామ పెద్దలు శిరిగిరి వెంకటపతి, సిరిగిరి శ్రీహరి, కుంచాల రమణ, శిరిగిరి రంగయ్య, యామ రమణ, యెలం గోవిందయ్య, పాపిశెట్టి శ్రీను, బత్తిని కృష్ణయ్య, జక్కా సుధాకర్, సూరినేని రామారావు, శిరిగిరి వెంకటేశ్వర్లు, శిరిగిరి సుబ్బారావు సూర్నేని రామకృష్ణ, సిద్ధాటపు రవి, ఆసుల రమేష్, యామ రామకృష్ణ, మార్తోట మధు, సిరిగిరి మురళి, బొర్రా రవి, యామ వెంకటరమణ, అనులపల్లె, గౌతవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కనిగిరి టు వేములపాడు రోడ్‌లో ఆదివారం వాహనదారులను హనుమంతునిపాడు మండల ఎస్సై కే.మాధవరావు తనిఖీలు నిర్వహించారు. మత్తు పానీయాలు సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే 'అన్నా'

విశాలాంధ్ర-కోమరోలు : మండలంలోని పొట్టిపల్లి గ్రామంలో దోనపాటి పిచ్చయ్య, లక్ష్మీ గుర్రమ్మల కుమారుడు విరశేఖర్, మౌనికల వివాహానికి మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు : స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సిద్ధవటం కొండల్‌రెడ్డి కుమారుడు మహేంద్రరెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కల్లూరు రామిరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, బోయల్ల నారాయణరెడ్డి, షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి) ఇరి కృష్ణారెడ్డి, యాట రాఘవేంద్ర ఉన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని మండలంలో ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పులిపాడు, ముండ్లమూరు, శంకరాపురం, మారెళ్ళ. పోలవరం, సింగనపాలెం, నాయుడుపాలెం, ఉమామహేశ్వరపురం, పూరిమిట్ల, భీమవరం, ఈదర, పసుపుగల్లు, ఉలగల్లు. రమణారెడ్డి పాలెం, తదితర గ్రామాలలో అమ్మవారుతొమ్మిది రోజులు పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం దసరా పండగ రోజు ఆలయాల్లో పూజలు నిర్వహించారు.. ఆలయాలు సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముళ్ళమూరులో సీతారాముల వారిని ట్రాక్టర్ తో ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా రాములవారు భక్తులకు దర్శనమిచ్చారు. రాములవారికి భక్తులు వారు పోస్తూ తమ భక్తిని చాటుకున్నారు. పూజారి దుర్భాకులనాగేష్ శర్మ పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రాజ్యాంగ వ్యతిరేకం - వర్గీకరణ అంశం

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగ వ్యతిరేకమని మాల జేఏసీ చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవనంలో మాల జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా దేవి ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ చేయటం రాజ్యాంగ వ్యతిరేకమని వర్గీకరణ చేసిన రాజకీయ పార్టీలు రానున్న రోజుల్లో మాలల సత్తా చూపిస్తారని ఆయన అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తప్పని వారు ప్రశ్నించారు. వర్గీకరణ కలదు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి విధితమే అయితే అప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మంచిది కాదా అని ఆయన ప్రశ్నించారు. భారతదేశంలో దళితులు ఐక్యంగా ఉండటం ఓర్చుకోలేని రాజకీయ పార్టీలు అన్నదమ్ముల మధ్య సిచ్చు పెట్టి వారిని ఒక వర్గంగా శీల్చి పబ్బం గడుపుకొనేందుకు వర్గీకరణ అంశం తెరమీదకు తెచ్చా రన్నారు. అదేవిధంగా క్రిమిలేయర్ దళితుల పొట్టలు కొట్టేందుకు కనుక వ్యతిరేకిస్తున్నామని పద్ధతి కొనసాగితే రానున్న రోజుల్లో దళితులందరికీ భిక్షాటన తప్ప మరో మార్గం లేదన్నారు. కాబట్టి వర్గీకరణకు వ్యతిరేకంగా 26వ తేదీ రాజ్యాంగ ఆమోద దినోత్సవం నాడు విజయవాడ నందు లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఈ సభను మాలలు వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు ఏకకంఠంతో ఢిల్లీకి వినబడేలా మాలలు సభను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు అశోక్ బాబు మల్లేశ్వరి నీలం నాగేంద్ర శ్రీరాములు వెంకట్ మరియు జిల్లా బాధ్యులు గోపీనాథ్ జనార్ధన్ జాలయ్య శాంతారావు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని గ్రామాల్లో శనివారం విజయదశమీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి వియజదశమీ సందర్భంగా రాజరాజేశ్వరీగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి మణిశర్మ, భైరవానంద స్వామి ప్రత్యేక పూజలతో పాటు చండీ హెూమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గుట్టమీదపల్లికి చెందిన అంకాల మల్లిఖార్జున, భాగ్యమ్మ దంపతులు ఆశ్రమంలోని దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎన్ఎన్‌పల్లికి చెందిన వై.పిచ్చిరెడ్డి, రమాదేవి దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

అన్న క్యాంటీన్‌కు రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని పట్టణానికి చెందిన ముత్యాల రామయ్య మర్యాద పూర్వకంగా కలిసి వారికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు. అన్న క్యాంటిన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.10వేలు ఎమ్మెల్యేకి అందచేశారు. ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల బాలుడు, పవన్, ముత్యాల కిషోర్ పాల్గొన్నారు.

వెలుగులోకి ప్రాచీన తెలుగు శాసనం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మిల్లంపల్లె వేణుగోపాలస్వామి ఆలయం లోని పురాతన తెలుగు శాసనం తాజాగా వెలుగులోకి వచ్చింది. సాధారణ శకం 1440లో మిల్లంపల్లెలోని గోపినాథ దేవుడి (ప్రస్తుతం వేణుగోపాలస్వామి) ఆలయంలో నిత్యాన్నదానానికి గాను ఓ గ్రామాన్ని కానుకగా ఇచ్చారు. శ్రీమన్మహా మహామండలేశ్వర అనివారణ సింహారావు అనే పాలకుడు శింగరయ్య కుమారుడైన వరదరాజులుకు కొలుకులసీమ లోని కూనెబోయనపల్లి (ఆవుబళపురం)ని బహుమతిగా ఇచ్చినట్లు శాసనంలో పేర్కొన్నారు. ఈ మేరకు పురావస్తు శాఖ అధికారులు నిర్ధారించినట్లు చారిత్రక పరిశోధకులు తురిమెళ్ల శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పంచాయతీ పరిధిలోని గోపాలపురంనకు చెందిన కొలనీడు నారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక కాలు తీసివేయబడింది. దీంతో పేద కుటుంబానికి చెందిన నారాయణ ఇంటి వద్దనే మంచానికి పరిమితమై దీనావస్థలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మానవతా సంస్థ స్పందించి దాతల సాయంతో 30 వేల రూపాయలను ఆదివారం ఉదయం ఆ పేద కుటుంబానికి తొలి విడత సాయంగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కల్లూరు రామిరెడ్డి, మేదబలిమీ ముసలయ్య, వి వెంకటేశ్వర్ల రెడ్డి, అంచూరి సత్య రెడ్డి, తోట రమేష్, తుదొడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే 'ఉగ్ర' దంపతులు

విశాలాంధ్ర-పామూరు : దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి, డాక్టర్ కవిత దంపతులు పామూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమును శనివారం సాయంత్రం సందర్శించారు. ఆలయ పాలకవర్గం సాదరముగా ఉగ్ర దంపతులను ఆహ్వానించి శాలవతో సత్కరించారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర దంపతులను వేద పండితులు ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు బాలకొండల రావు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీలు ఇరి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, గోళ్ళ వెంకటేశ్వర్లు, బైరెడ్డి జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పెదఉల్లగల్లు మాజీ సర్పంచ్ జిల్లెమూడి పార్వతి చౌదరి కుమారుడు జిల్లెమూడి రాంబాబు, శిరీష దంపతుల కుమార్తె అవిన్య శ్రీ పుట్టినరోజు వేడుకలలో టిడిపి కూటమి దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారిని ఆశీర్వదించారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ప్రసాదించాలని, భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని దీవించారు. ఈ కార్య క్రమంలో దర్శి మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

క్రమశిక్షణతో పనిచేసిన కార్యకర్తలకు ఉన్నత పదవులు

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-కొండపి : తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో క్రమశిక్షణతో పని చేసిన కార్యకర్తలకు ఉన్నత పదవులు ఇచ్చి పార్టీ గౌరవిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మారిటైం బోర్డు డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన దామచర్ల సత్యనారాయణ (సత్య)ను ఆదివారం కొండపిలోని కామేపల్లి రోడ్లోని ప్రైవేటు కల్యాణ మండపంలో టిడిపి కార్యకర్తలు నిర్వహించిన అభినందన సభలో మంత్రి వీరాంజనేయ స్వామి పాల్గొని మాట్లాడారు. టిడిపి పార్టీలో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు ఉన్నత పదవులు ఇచ్చి గౌరవిస్తారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి అహర్నిశలు శ్రమించిన దామచర్ల సత్యన్నారాయణకు చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చి గౌరవించడం జరిగింది అన్నారు. సన్మాన గ్రహీత రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనకు ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. తనపై ప్రేమతో టిడిపి కార్యకర్తలు నాయకులు నిర్వహించిన సన్మానానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి మాజీ ఏఎంసి చైర్మన్ గొరిపాటి రామయ్య చౌదరి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నేతి రవికుమార్, కొండపి మండల టిడిపి అధికార ప్రతినిధి గుండపనేని రామ్మూర్తి నాయుడు, పెట్లూరు టిడిపి నాయకులు ఆరేతోటి బాబురావు, నెన్ను రుపాడు నాయకులు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, గుర్రప్పడియ టిడిపి నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, ఈదర కిరణ్ కుమార్, ముసునూరు వెంకటేశ్వర్లు (దేవర) నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని పలు దేవాలయాల్లో దసరా నవరాత్రులు పురస్కరించుకొని శనివారం నాడు విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆలయ పూజారి కొండవీటి సుదర్శన చార్యులు, వేకువజామునే లక్ష్మీ నరసింహ స్వామికి, ప్రత్యేక అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంధ్య వేళలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, స్వామి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక గ్రామ దేవత పోలేరమ్మ దేవాలయంలో ఆలయ పూజారి సురేష్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మొట్ల మల్లికార్జునపురం వద్ద స్థానిక భ్రమరాంబిక దేవి. అమ్మవారికి ఆలయ పూజారి అశ్విని కుమార్, ప్రత్యేక అలంకరణ నిర్వహించి అమ్మోరు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు ఉదయం నుండి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామోత్సవంలో పాల్గొన్న 'బూచేపల్లి'

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు మండలం లక్కవరం గ్రామంలో దుర్గాదేవి గ్రామోత్సవంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక, మండల నాయకులు డాక్టర్ బూచేపల్లికి ఘన స్వాగతం పలికారు. యువకులు ఉత్సాహంగా డాక్టర్ బూచేపల్లితో సెల్ఫీలు దిగి తమ ఆనందాన్ని పంచు కున్నారు. డాక్టర్ బూచేపల్లి దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నాగంపల్లిలో క్రిస్టియన్ అసెంబ్లీ నూతన మందిరం ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లి గ్రామంలో గల ఆదిఆంధ్ర కాలనీలో గ్రామ పెద్దలు గ్రామస్తులు నూతనంగా నిర్మించుకున్న క్రిస్టియన్ అసెంబ్లీ మందిరం భవన నిర్మాణాన్ని శనివారం దైవజనులు పులుకూరి రాంబాబు ప్రకాష్ రాజు జాషువాలు సంఘ పెద్దలు కలిసి ప్రారంభించారు. కూటములలో దైవజనులు సాంబాబు, ప్రకాష్ రాజ్, జయరాజులు మాట్లాడుతూ దేవుని మందిరంలో అందరూ పరిశుద్ధ కలిగి ఉండి, పరిశుద్ధతను కాపాడాలన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పరుచూరి తిరుపతి రాయుడు కుమార్తె తుమ్మల జ్యోతి, ఉదయ భాస్కర్ దంపతుల కుమారులు సాత్విక్, రిత్విక్ల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో టిడిపి కూటమి దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, కొర్రపాటి బుచ్చిబాబు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్కు రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్రెడ్డిని రాచర్ల మండలం, జేపీ చెరువు గ్రామానికి చెందిన పసుపులేటి పెద్ద జమాలయ్య మర్యాదపూర్వకంగా కలిసి అన్న క్యాంటీన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. 10లు ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సిద్ధం పెద్ద నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి స్వామి



విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని పెరికపాలెం గ్రామానికి చెందిన వెంకట పవన్ కుమార్, లక్ష్మి మనీషా పెండ్లి వేడుకల్లో ఆదివారం నాడు రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండ్లి కుమారుని కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మండవ ప్రసాద్, కర్నా కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం

ఎస్ఐ ఆర్.సుమన్

విశాలాంధ్ర-సీఎస్పురం : ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రమైన సీఎస్పురం బస్టాండ్ సెంటర్లో ఎస్ఐ సుమన్ వాహన తనిఖీలు చేట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ టూ వీలర్ వాహనదారులు హెల్మెంట్, లైసెన్సు, రిజిస్ట్రేషన్ కలిగివుండాలని, అదే విధంగా ఫోర్ వీలర్ వాహన దారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ,ఎస్టీల వర్గీకరణ మనువాదుల కుట్ర

◈ రాజ్యాంగ మౌలిక సూత్రాలను విస్మరించిన సుప్రీంకోర్టు తీర్పు

◈ మాల సంఘాల జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు గోళ్ల అరుణ్ కుమార్

విశాలాంధ్ర - రేపల్లె : ఎస్సీ ఎస్టీ ఉప కులాల రిజర్వేషన్లను వర్గీకరించి క్రిమిలేయర్‌ను రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై శనివారం బాపట్ల జిల్లా నగరం మండలం సజ్జవారిపాలెం లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్‌లో రేపల్లె డివిజన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలల చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా విచ్చేసినటువంటి మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన వర్గీకరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, 2004లో సుప్రీంకోర్టు ఆ తీర్పును కొట్టు వేసిందన్నారు. ఆనాటి తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గాని వర్గీకరణను కోరుతున్న ఎమ్మార్పీఎస్ నాయకత్వం కానీ, సుప్రీంకోర్టులో కనీసం రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేయలేదన్నారు. పంజాబ్ రాష్ట్రంలో వాల్మీకి మోచి కులస్తులకు ప్రత్యేక కేటగిరి రిజర్వేషన్ అమలు చేయాలని, పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మసనానికి వేసిన రివ్యూ పిటిషన్‌పై చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసును ముడిపెట్టి సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 335 ద్వారా 1932 బ్రిటిష్ ప్రభుత్వం నుండి అమలవుతున్న ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వాటి యొక్క లక్ష్యాన్ని నీరుగారుస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేయడానికి పూర్తిగా ఈ దేశం నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టు ద్వారా రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును వెలువడించిందని ధ్వజమెత్తారు. ఇవి చెన్నయ్య మాలలకు కనీసం నోటీసులు ఇవ్వకుండా పంజాబ్ కేసును ఇంప్లీట్ చేయడం ప్రాథమిక హక్కులకు విరుద్ధమైనదన్నారు. రాజ్యాంగంలో క్రిమిలేయర్ అనే పదం ఎక్కడ కూడా నిర్వచించబడలేదని అటువంటి పదాన్ని ఎస్సీ ఎస్టీలకు ఆపాదించడం రాజ్యాంగ వ్యతిరేకమైనదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ ఎస్టీలను పూర్తిగా సామాజిక, ఆర్థిక రాజకీయ హక్కులకు దూరం చేసే విధంగా ఆర్ఎస్ఎస్, బిజెపిలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. విశిష్ట అతిథి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ మాలల హక్కుల కోసం సమయం సందర్భాన్ని బట్టి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతు ఇచ్చినప్పటికీ కూడా జాతికి ద్రోహం తలపెట్టాలని చూస్తే సహించేది లేదని, వర్గీకరణ పేరట మనువాదులుగా చిత్రీకరించడాన్ని అంబేద్కర్ వాదులుగా సహించేది లేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలకతీతంగా మాలలు ముఖ్యంగా విద్యార్థియువత సంఘటనకావలసినటువంటిఆవశ్యకత నేడు వచ్చిందని స్పష్టం చేశారు. మాలలపైఏవరుదాడులకుపాల్పడినతిరుగుబాటుతప్పదనిహెచ్చరించారు మాల ఉద్యోగుల సంఘం నేత ధోనిపాటి ప్రసాదు స్వాగత పరిచయం చేయగా ఏపీ మాల మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సా నాగరాజు వందన సమర్పణ చేశారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలా జోజి బాబు, టిడిపి సీనియర్ నాయకులు తెనాలి శ్యామ్ సుధాకర్ రావు, ధూళిపూడి, పెనుమూడి సర్పంచులు కురగంటి హేమమృతం ఆనంద్, దారం విజయ్, వైఎస్ఆర్సిపి పేటేరు ఇన్చార్జి కనపర్తి రవికిరణ్, జై భీమ్రావు భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పరిశె కోటయ్య, గ్లోబల్ రిపబ్లిక్ ను పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బదుగు గోపి, ఆర్మీ జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు, జనసేన పార్టీ నగరం మండల ఉపాధ్యక్షులు మండే ప్రసాద్, రేపల్లె పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మధు, సురేష్, మాజీ ఏజీపీ దారం సాంబశివరావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏమని ప్రేమ్ కుమార్, ఉద్యోగ సంఘం నాయకులు దాసరి ఏడుకొండలు, తదితరులు ప్రసంగించి మాలలు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజ శ్రేయస్సుకు అంబేద్కర్ వాదులుగా దోహదపడాలని మాలలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ చల్లపల్లి కోటేశ్వరరావు, మాల ఉద్యోగులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు, రేపల్లె నియోజకవర్గం నుంచి మాలలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి మండలంలో 'పల్లె పండుగ'

విశాలాంధ్ర - బల్లికురవ : నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన వేమవరం,ఉపమాగులూరు, కొప్పెరపాలెం 15న బల్లికురవ,చెన్నుపల్లి, నక్కబొక్కల పాడు 16న గుంటుపల్లి,అంబడిపూడి,వల్లాపల్లి 17న కొమ్మినేనివారి పాలెం,ముక్తేశ్వరం,వైదన 18న వెలమ వారిపాలెం, కొత్తూరు,కొప్పెరపాడు 19న గొర్రెపాడు, కూకట్లపల్లి, ఎస్ఎల్ గుడిపాడు,కే రాజుపాలెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణం, మురుగు కలవల నిర్మాణం,బీటీ రోడ్ల నిర్మాణం,గోకుల షెడ్లు నిర్మాణం,నీటి సంరక్షణ తదితర పనులు గుర్తించి తక్షణమే నిర్మాణం చేపట్టేందుకు ఆయా గ్రామ పంచాయతీలలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె సూచించారు. ఈ గ్రామ సభలకు సర్పంచులు ఎంపీటీసీలు , అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె కోరారు.

కుక్కను తప్పించబోయి ద్విచక్ర వాహనదారుడి మృతి

విశాలాంధ్ర - మార్టూరు : ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రం మార్టూరులో శనివారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం వలపర్ల ఎస్సీ కాలనీకి చెందిన కొప్పుల సుబ్బారావు (48) అదే కాలనీకి చెందిన గారపాటి శ్రీనుతో కలిసి బైకుపై శనివారం సాయంత్రం మార్టూరు వచ్చి తిరిగి 7.30 గంటల ప్రాంతంలో స్వగ్రామం వలపర్ల బయలుదేరారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న బైకు సర్వీసు రోడ్డులో శ్రీ వాసవి గ్రానైట్ సమీపంలో వేగంగా వెళుతుండగా హఠాత్తుగా వాహనానికి అడ్డంగా కుక్క రావడంతో దానిని తప్పించే క్రమంలో బైక్ అదుపుతప్పి ఇద్దరు కింద పడిపోయారు. ప్రమాద తీవ్రతకు బైకు నడుపుతున్న సుబ్బారావు తీవ్ర గాయాలు తో అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి గారపాటి శ్రీను తీవ్రంగా గాయ పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న శ్రీను ను గుంటూరు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు సుబ్బారావు తమ్ముడు కొప్పుల బుజ్జిబాబు శనివారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వటంతో ఏఎస్ఐ సైదా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుబ్బారావు మృతదేహాన్ని మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు సుబ్బారావుకు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతుడు శ్రీనివాసరావు అవయవదానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : కృష్ణా జిల్లా మోపిదేవి మండలం సమీపంలో మూడు రోజులు కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజాంపట్నం గ్రామానికి చెందిన చెన్ను శ్రీనివాసరావు (52) కు తీవ్ర గాయాలై ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ జీవన్ ధార్ ఆర్గనైజేషన్ ద్వారా మృతుడి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుడి అవయవాలను దానం చేశారు.మృతుడు చెన్ను శ్రీనివాసరావు అంత్యక్రియలను ఆదివారం నిజాంపట్నం నిర్వహించారు.అయన భౌతికాయాన్ని నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణతో కలిసి నిజాంపట్నం తహసీల్దార్ షాకీర్ పాషా, నిజాంపట్నం ఎస్ఐ కె.తిరుపతిరావు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ బాబు, టీడీపీ నాయకులు ఇమ్రాన్ ఖాన్, టీడీపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కన్యకాపరమేశ్వరీ ఆలయంలో 'తెన్నేటి' ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-పర్చూరు:పర్చూరులో వేంచేసియున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు దసరా నవరాత్రులలో భాగంగా శనివారం జరిగిన ప్రత్యేక పూజలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంపికి భాజాభజంత్రీలతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశీర్వదించారు. కమిటీ అధ్యక్షులు శ్రీరాం వెంకటసుబ్బారావు, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్ ఎంపీని సత్కరించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, భక్తులు, చిన్నారులు, మహిళలు ఉన్నారు.

వైభవంగా స్వామివారి గ్రామోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. మహిళల కోలాటం ఆహుతులను అలరించింది. భక్తులు తీర్థప్రసాదములు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండ ఆలయ ఈఓ, అధ్యక్షులు రావూరి వెంకటశివ ప్రసాద్ ఏర్పాట్లు చేశారు.

ముఖమండప నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రూరల్ మండలం పేటేరు భావాజీ మఠంలో 50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ముఖ మండప నిర్మాణము నూతన జీవధ్వజము శంకుస్థాపన కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్, గూడపాటి శ్రీనివాసరావులు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉప కమిషనర్ బసవ శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా దేవాదాయ శాఖ అధికారి జె సూర్యప్రకాశరావు, కార్యనిర్వహణ అధికారి దీవి వెంకట అప్పలాచార్యులు, కాంట్రాక్టర్ గంటా సాంబశివరావు, అనువంశిక అర్చక స్వామి గంగావజ్జల రామకృష్ణ, సూపరింటెంట్ ఇంజనీర్ కే సతీష్, కర్నూలు దేవాదాయ శాఖ ఇనిస్పెక్టర్ కుమార్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాసరావు, గ్రామస్తులు, టిడిపి నాయకులు, గోలి రామ శేషగిరిరావు, దీవి ధనుంజయరావు, కొలుసు గౌరీ దుర్గ, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఎంపీటీసీ తాండ్ర ఆశీస్సులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం సచివాలయం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కాసాని అనూష వంశీల వివాహం పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు వివాహ వేడుకకు హాజరై అనూష వంశీలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

పార్కుల నిర్వహణపై అలసత్వం వహించవద్దు

- కమీషనర్ రఘునాథరెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది హాజరు పట్టిక ఆదివారం ఉదయం కమీషనర్ జి. రఘునాథ రెడ్డి తనిఖీ చేశారు. పలు వార్డులలో త్రాగునీరు సరఫరా గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పెయింటర్స్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ,ప్యాడిసన్ పేట, ఇందిరా నగర్ కాలనీ, రాజీవ్ నగర్, గేటుకొత్తపాలెం, గంగపుత్ర కాలనీ, బేతనీ కాలనీలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పక జరిగేలా చేయాలని సిబ్బందికి సూచించారు. వీధి దీపాలను నిరంతరం పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పట్టణం లోని పార్కుల నిర్వహణ పై అలసత్వం వహించ కూడని పేర్కొన్నారు.

మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు ప్రారంభించాలి

- వైసీపీ దివ్యాంగులు విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజీ, పనులను వెంట నే నూతనంగా ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టాలని లేని పక్షంలో పోరాటం చేయ దానికి సిద్ధంగా ఉన్నామని వైసీపీ చల్లా రామయ్య పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న బాపట్లలోని జమ్ములపాలెం రోడ్ లో ఉన్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల నిలిపి వేశారని టిడిపి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని పనులు పున ప్రారంభించాలని తెలిపారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల జిల్లా ప్రజల కొరకు మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం చేసిన కృషిని నేడు కూటమి ప్రభుత్వం నిర్మాణ పనులను నిలిపి వేయడని తీవ్రంగా ఖండించారు. బాపట్ల ప్రజలు ఏ ఆరోగ్య సమస్యలు వచ్చినా గుంటూరు లేదా ఒంగోలు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని, మార్గం మధ్య లోనే ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ పార్టీలకు రాజకీయాలకు సంబంధం లేకుండా మన బాపట్ల ప్రజల అభివృద్ధి కొరకు సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి ఆగిపోయిన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను మొదలు పెట్టాలని కోరారు. కూటమి ప్రభుత్వం మన బాపట్ల జిల్లాను తొలగిస్తే మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రులను పక్క ప్రాంతాలకు తరలిస్తే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని చల్లా రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జగనన్న సైన్యం భోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆకుల విష్ణుమూర్తి, కత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

117 మద్యం షాపులకు 2103 దరఖాస్తులు

విశాలాంధ్ర – బాపట్ల : రెండేళ్ల కాలపరిమితి లైసెన్స్ కోసం జిల్లాలో ఉన్న 117 మద్యం దుకాణాలకు 2103 దరఖాస్తులు వచ్చాయి. నేడు బాపట్ల పట్టణంలో డ్రా తీయనున్నారు. అత్యధికంగా ఇంకొల్లు మండలంలోని 114 దుకాణానికి 47, 115, 113 దుకాణాలకు 45 చొప్పున దరఖాస్తులు వేశారు. ఒక్కో దరఖాస్తుకు రూ. రెండు లక్షల చొప్పున నాన్ రిఫండబుల్ రుసుం రూపంలో ప్రభుత్వానికి రూ.42.06 కోట్ల ఆదాయం వచ్చింది.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల నుండి వాడరేవు గ్రామం వెళ్ళే రహదారిలో నగరవనం సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నీటిలో ఒక వ్యక్తి ముఖంపై గా యాలతో మృతి చెందాడు. సమా చారం అందుకున్న చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామానికి చెందిన పులి శ్రీనివాసరావు (45)గా గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బలంగానే వైసీపీ క్యాడర్

◈ అధైర్యపడొద్దు.. తిరిగి పుంజుకుంటాం

◈ జిల్లా మార్పుపై కలత చెందా

◈ మెడికల్ కాలేజీ తరలిపోతే భావితరాలకు తీవ్ర నష్టం

◈ సమష్టిగా జిల్లా అభివృద్ధి మెడికల్ కాలేజ్ పూర్తి చేద్దాం

◈ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర – బాపట్ల : 45శాతం ఓటు బ్యాంకు ఉన్న వైసీపీ పార్టీని ఎవరు ఏమి చేయలేరని వైసీపీ క్యాడర్ నియోజకవర్గంలో ఎంతో బలంగా ఉందని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. అమెరికా పర్యటన ముగించుకొని ఆది వారం రాత్రి బాపట్ల విచ్చేసిన కోనాకు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా రైల్వే స్టేషన్ కు తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి రథం బజార్లో ఉన్న పార్టీ కార్యాలయం వరకు కార్య కర్తలతో కలిసి పాదయాత్రగా విచ్చేశారు. వైఎస్ ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దే శించి ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం తర లింపు అనే విషయం తెలిసి ఎంతో కలత చెందా నని,నిద్ర పట్టలేదు అని, భోజనం కూడా చేయలేక ఆవేదనకు గురయ్యాను అన్నారు. జిల్లా కేంద్రం సాధించుకోవటానికి ఎంతో కష్టపడ్డామని అది తరలిపోతే బాపట్ల అభివృద్ధి నిలిచిపోతుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారితో కలిసి జిల్లా కేంద్రం సాధనకు అందరం కృషి చేద్దాం అన్నారు. ఇది అందరి బాధ్యత అని భావితరాలకు మనం ఇచ్చే బహుమానం అన్నారు. మెడికల్ కళాశాల పనులు ఆపివేశారు అనే విషయం తెలిసి నా హృదయం చలించిపోయిందన్నారు. అన్ని హంగులతో అందరికీ ఉపయోగపడేలా బాపట్లకు మెడికల్ కళాశాల సాధించి జమ్ములపాలెం రహదారిలో దానిని ఏర్పాటు చేశాం అన్నారు. ఎంతో క్లిష్టమైన పునాదుల పనిని గత ప్రభుత్వంలోని పూర్తి చేశామన్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించలేక గుత్తేదారు పనులు ఆపేశారని తెలిసి ఎంతో బాధపడ్డాను అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం మెడికల్ కళాశాల పనులు కూడా తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, తాను కూడా ఈ విషయంపై వారితో కలిసి పోరాడటానికి సిద్ధమన్నారు. జిల్లా కేంద్రం, మెడికల్ కళాశాల అనే రెండు విషయాల్లో బాపట్ల వాసిగా చెబుతున్నాను ప్రస్తుతం ఉన్న పార్టీ నాయకులు, శాసనసభ్యులు స్వార్థంగా ఆలోచించి ఆ రెండిటిని పూర్తిచేసే బాధ్యతను తీసుకోవాలని ఒక బాపట్ల జిల్లా వాసిగా ఇవి మనందరివి అన్నారు. భావితరాలకు వీటిని మనం అందిస్తే బాపట్ల ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట వైసీపీ కన్వీనర్లు రాఘవరెడ్డి, కాగిత సుధీర్ బాబు, ఏడుకొండలు, నారపరెడ్డి, ఎంపిపి హరిబాబు, వనజ, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, సీతారామిరెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బారావు, పిట్టలవారిపాలెం ఇంచార్జ్ ఎంపీపీ రామరాజు, ఇతర నాయకులు కార్యకర్తలు సర్పంచులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల శ్రేయస్సే ట్రస్ట్ లక్ష్యం

యేమినేని వెంకటరమణారావు (బుల్లి బాబు)

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామ ప్రజల శ్రేయస్సే శ్రీ భక్త ప్రస న్నాంజనేయ స్వామి చారిట బుల్ ట్రస్ట్ లక్ష్యమని ఆ ట్రస్ట్ ఫౌండర్, దిండి గ్రామ మాజీ సర్పంచ్ యేమినేని వెంకటర మణారావు (బుల్లి బాబు) అన్నారు.శనివారం మండ లంలోని దిండిలో శ్రీ భక్త ప్రసన్నాంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దిండి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఉచితంగా మంచి నీటి చేతి పంపులు ఏర్పాటు అలాగే మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించిన అనతి కాలంలోనే తొలిదశలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేసినట్లు తెలిపారు.దిండి పంచాయతీ పరిధిలోని నర్రావారిపాలెం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీటి వాటర్ ప్లాంట్ ను త్వరలో ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివ ప్రసాద్ సహాయ, సహకారా లతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంతో పాటు గ్రామాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా, సహాయ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకుడు ఖాదర్ బాబు, ఎన్.పోలీరాజు, గంగ రాజు, నర్రా సునీల్, అబ్బాస్ ఖాన్, ఎండీ హుస్సేన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహన పూజలో దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : విజయదశమి పండగ సందర్భంగా శనివారం వాహనాలకు కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, జమ్ములమడక సర్పంచ్ పాశం కొండయ్య, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గంజి రవీంద్రరెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త మీరావలి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి దర్శి ఎమ్మెల్యే, వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ బంధం నిండు నూరేళ్లు కలకాలం హాయిగా సాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీతబ్రహ్మానంద రెడ్డి, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, భీమిరెడ్డి శివరామిరెడ్డి, పాల్గొన్నారు.

అన్న ప్రాసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కూటగుండ్ల గ్రామంలో దేవిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి మనవరాలు వెంకట సాన్విక అన్న ప్రాసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు వారి దంపతులు రజనీ,మండల టీడీపీ నాయ కులు గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బ య్య,సుమిత్రా తిరుపతిరెడ్డి కూటగుండ్ల గ్రామ టీడీపీ నాయకులు,శ్యామల పుల్లారెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి,దేవిరెడ్డి వెంక టేశ్వరరెడ్డి, దేవిరెడ్డి వెంకటరామిరెడ్డి,దేవిరెడ్డి రామ కృష్ణారెడ్డి, దేవిరెడ్డి కోటిరెడ్డి నాయ కులు, కార్యకర్తలు,నాయకులు, పాల్గొని దేవిరెడ్డి వెంకట సాన్విక ను ఆశీర్వదించారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచేస్తుందని చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. ఆదివారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీతో పాటు టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు, కడియాల రమేష్ బాబులను లక్ష్మీ నివాసంలోఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలపై చర్చించారు. నాలుగు నెలల కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజ లకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై

సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్ రాజకీయాలు ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం పై వీరు మధ్య చర్చ నడిచింది. రా జకీయాలతో పాటు వైద్యురాలిగా పేదలకు సేవ లందిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఎమ్మెల్యే కొండయ్య అభినందించారు.

శ్రీ లక్ష్మీ శ్రీనివాస గ్రానైట్స్ అండ్ టైల్స్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఒంగోలు రోడ్డులో కొమ్మునూరు పంచాయితీ, బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన వేమిరెడ్డి కోటేశ్వరరెడ్డి మరియు పి శ్రీనివాసరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస గ్రానైట్స్ అండ్ టైల్స్ షాపును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : విజయ దశమి సందర్భముగా సంతనూతలపాడు అంబేద్కర్ నగర్ లోనున్న పోలేరమ్మతల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా ఆలయ అర్చకులు పలతోటి శివరామకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద మందికి అన్నదానం చేసారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మార్పూడి బాల కోటయ్య మార్పూడి అంజయ్య మార్పూడి శ్రీనివాసరావు అల్లడి వెంకటనర్సు మరియు మహిళలు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర- పెదనందిపాడు : యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని స్థానిక రోటరీక్లబ్ అధ్యక్షులు నల్లపనేని శివప్రసాద్ అన్నారు. ప్రముఖ యోగా గురువు బాబారాందేవ్ శిష్యులు,హైదారాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో ఇండియన్ పోలీస్ సర్వీస్ వారికి యోగా శిక్షణ ఇస్తున్న కనపర్తి నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక శివాలయం కళ్యాణ మండపం నందు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివప్రసాద్ మాట్లాడుతూ నేటి కలుషిత వాతావరణంలో ప్రజలు వ్యాధుల బారినపడి చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తున్న మీదట ప్రతి ఒక్కరు యోగా చేసివ్యాధి నిరోధకశక్తిని పెంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త నాగూర్, సుభిక్ష సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కొల్లా సీతారామయ్య పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండలంలో నెంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణములకు శంకు స్థాపన చేయుటకు సోమవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు తిక్కిరెడ్డిపాలెం, ప్రత్తిపాడులోని రావిపాటివారిపాలెం, గనికపుడి గ్రామాలలో సిమెంట్ రోడ్లకు శంకు స్థాపన చేయనున్నారు.

ఘనంగా దసరా వేడుకలు

విశాలాంధ్ర-తాళ్లూరు : దసరా పండుగ సందర్భంగా శని, ఆదివారాలలో తాళ్లూరు మండ లంలోని పలుగ్రామాలందు దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగ సంద ర్భముగా తాళ్లూరులోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు గ్రామంలో శనివారం గ్రామోత్సవం జరిపారు. ఈ సందర్భంగా కేరళ కళాకారులు నిర్వహించిన కథాకళి డప్పు వాయిద్యాలు అలరించారు. బొద్ది కూరపాడు గ్రామంలో శ్రీగంగా పార్వతి వర్ధిని సమేత సోమేశ్వరస్వామి దేవాలయం, మాధవ స్వాముల ఉత్సవిగ్రహాలను అలంకరించి గ్రామో త్సవం నిర్వహించారు. శనివారం రాత్రి తాళ్లూరు లోని పార్వతీ సమేత రామలింపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి, రుక్మిణీ సమేత వేణుగోపా లస్వామి ఆలయాల వద్ద దేవీ నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. దశమి సందర్భముగా స్వాముల దేవతా మూర్తులవిగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరే గింపు నిర్వహించి పారువేట వద్దకువెళ్లి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామవీధుల్లో స్వాములనగర యాత్ర జరిపారు. పది రోజు లపాటు దుర్గామాతకు శరన్నవరాత్రులు నిర్వ హించి గ్రామాల్లో ఊరేగింపు చేపట్టారు. తాళ్లూరులో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన మందిరం నందు కోడూరు నరసింహం పంతుల భజన బృందంచే చేపట్టిన కోలాట ప్రదర్శన అందరిని అలరించింది. ఆయా కార్యక్రమాల్లో ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, ఐ.సుబ్బా రెడ్డి, కోట క్రిష్ణారెడ్డి, చందోలు రామారావు, కోట మస్తేరెడ్డి, చందోలు ఆంజనేయులు, అనపర్తి లక్ష్మయ్య, ఆలయకమిటీ చైర్మన్ పులి అంజిరెడ్డి, పులి ప్రసాద్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రజా సంఘాల నివాళి

విశాలాంధ్ర-నరసరావుపేట : గాంధీ పార్క్ వద్ద ఉదయం 11 గంటలకు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ కామ్రేడ్ జీఎన్ సాయి బాబాకు ప్రజా సంఘాలు నివా ళులర్పించారు. ఈ కార్యక్ర మంలో పిడిఎమ్ రాష్ట్ర నాయ కులు వై.వెంకటేశ్వరావు, నల్లపాటి రామారావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంభాల ఏడు కొండ లు, ఎంసిపిఐయు జిల్లా కార్య దర్శి రెడ్ బాషా, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్య దర్శి చిన్న, చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు షేక్ సిలార్, పిడియం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ తదితరులు పాల్గొ న్నారు. స్థానిక గాంధీ పార్క్ వద్ద ప్రొఫెసర్ సాయిబాబాకు ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా 90 శాతం విక లాంగు డైనప్పటికీ ప్రజా ఉద్య మాలను ముందుకు నడిపించ డంలో, తొణుకు బెణుకు లేకుండా సూటిగా, ధైర్యంగా రాజ్యాన్ని ప్రశ్నించే దాంట్లో ముందు వరుసలో కామ్రేడ్ జీఎన్ సాయిబాబా ఉన్నార న్నారు. దీర్ఘకాలం తప్పుడు కుట్ర కేసులు జైలు జీవితం అనుభవించి, జైలులోనే అనేక జబ్బులతో, మరణపు అంచుల్లో కి వెళ్లి, ఇటీవల ముంబై హైకోర్టు నిర్దోషిగా విడుదల చేసిన, జైలు జీవితంలో ఏర్ప డిన తీవ్ర అనారోగ్య సమస్యలు చుట్టూ ముట్టి అమరుడ య్యారని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.

భారీ వర్షాలతో పొంగిన వాగులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పలుచోట్ల వాగులు వంకలు పొంగిపోర్లాయి. ప్రవాహంలో కారు ప్రమాదవశాత్తు కొట్టుకుపోయింది. గ్రామస్తులు అప్రమత్తం అవడంతో ప్రయాణికులను కాపాడారు. కురిసిన వర్షాలతో సేద్యం మొదలుపెట్టిన రైతన్నలకు నిరాశ ఎదురైంది. పొలంలోని నారుమళ్ళు నీటితో మునిగిపో వడంతో మరల నారు వేసే పరిస్థితి ఏర్పడింది. శనివారం కురిసిన వర్షం కారణంగా ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గొర్ల సోమయ్య గొర్రెల కాపరి యొక్క గొర్రెల షెడ్డు విరిగి పడిపోవడంతో షెడ్డులో ఉన్న గొర్రెలకు స్వల్ప గాయాలు అయ్యాయని తెలిపారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గోకుల్ షెడ్ల ద్వారా గొర్రెలకు పశువులకు షెడ్లు నిర్మించేందుకు ప్రభుత్వము, పశుసమర్ధ శాఖ వారు సహాయం చేయాల్సిందిగా కోరారు.

మత్స్యకారుడు మృతి

విశాలాంధ్ర - రేపల్లె : చేపల వేటకు వెళ్లి రేవులో ప్రమాదవశాత్తు మునిగి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి అందిన సమాచారం మేరకు రేపల్లె నియోజకవర్గంలోని కొత్తపాలెం గ్రామంలో నాలి రేవులో చేపల వేటకు వెళ్లి చేన్ను నాంచారయ్య (58) సంవత్సరాలు మృతి చెందిన సంఘటన జరిగింది. చేపల వల కడుతున్న సమయంలో కాలుజారి ప్రమాదవశాత్తు రేవులో పడి తెల్లవారితే ఆదివారం ఉదయం చేపల వలలో శవమై నాంచారయ్య మృతదేహం కనిపించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. రేవులో నుండి మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు అడవులదీవి ఎస్ఐ శివశంకర్ రెడ్డి తెలిపారు.

టెండర్ దారులు సకాలంలో హాజరు కావాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మద్యం షాపులకు టెండర్లు వేసినవారు సోమవారం ఒంగోలులోని కలెక్టరేట్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో లాటరీ తీసేందుకు వై.పాలెం సర్కిల్ పరిధిలో యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాలకు సంబంధించిన మద్యం షాపులకు టెండర్లు వేసిన దుకాణ దారులు సకాలంలో హాజరు కావాలని యర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రా తియ్యటానికి నాలుగు కౌంటర్‌లు కేటాయించారని, టెండర్ దారులంద రు సోమవారం ఉదయం 8 గంటలకు కౌంటర్ దగ్గరకు చేరుకోవాలని మధ్యాహ్నం 12 లోపు ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఎక్సైజ్ సీఐ తెలిపారు.

చెడుపై మంచి సాధించిన విజయం దసరా

విశాలాంధ్ర - చీరాల : దుష్ట శక్తిపై దైవ శక్తి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటారని, చెడుపై మంచి సాధించిన విజయం దసరా అని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు.శనివారం దేవీ నవరాత్రి నగరోత్సవాలలో భాగంగా చీరాల బాయ్స్ హైస్కూల్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అమ్మవారి నగరోత్సవ ప్రతిమలను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆయన ధర్మపత్ని బాలకొండమ్మ సందర్శించిన అనంతరం గోపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ మహిషాసుర మర్దిని అమ్మవారి కరుణా కటాక్షాలతో ఎటువంటి విపత్తులు లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు.ఎంతో అనుభవం విజనరీ కలిగిన చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.చీరాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ హైజంప్ పోటీల్లో వెంకట్రావుకు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - రేపల్లె : మలేషియా దేశం కౌలాలంపూర్‌లో ఈ నెల 11, 12తేదీలలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో బాపట్ల జిల్లా నగరం మండలం, బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గుంటూరు వెంకట్రావు హైజంప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా 200 మీటర్ల లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. ఇతని స్వగ్రామం నగరం మండలం బెల్లంవారిపాలెం ఉద్యోగ రీత్యా తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు వెంకట్రావును అభినందించారు.

కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

విశాలాంధ్ర - చీరాల : కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రతి కుటుంబం పై ఉండాలని చీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎన్ఆర్‌పిఎం పాఠశాల ఆవరణలో నిర్వహించిన పార్వాటా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ధర్మపత్ని భూలక్ష్మిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ చెడుపై మంచి,సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని అన్నారు.నియోజక వర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వుండాలని దుర్గామాతను కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరకు అడుసుమల్లి మల్లికార్జునకు ఆహ్వానం

విశాలాంధ్ర - బాపట్ల : శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19,20 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 24 గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా జాతర కార్యక్రమానికి బాపట్ల పట్టణం నుంచి రచయిత,కవి విశ్రాంత ట్రాన్స్ కో ఉద్యోగి అడుసుమల్లి మల్లి కార్జునకు ఆహ్వానం అందింది. ప్రపంచ తెలుగు సాహితీ ఉత్సవంలో పాల్గొన్న వారి పేరు ప్రపంచ రికార్డులు పత్రంలో నమోదు కాబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ట్రాన్స్ కో రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ ఆలపర్తి నారాయణస్వామి, సభ్యులు ప్రజాకవి, డాక్టర్ శ్రీనివాస్,లైబ్రేరియన్ శివాజిగణేషన్ పలువురు అభినందించారు.

ఘనంగా దసరా వేడుకలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని వివిధగ్రామాల్లో దసరావేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయాలు, వేణు గోపాలస్వామి , అంకమ్మ మహలక్ష్మమ్మ తదితర దేవస్థానాల్లో దేవినవరాత్రి వేడుకలు నిర్వహించి శనివారం పేరు కార్యక్రమాలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఉప్పుగుండూరులో దిన్నెమీద కనగాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద దేవినవరాత్రులు వేడుకలు నిర్వహించి కోలాటం అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఆదివారం అత్యంత వైభవంగా మహిళలతో కోలాటం ప్రదర్శనతో గ్రామోత్సవం నిర్వహించి పెద్దగంజాం సముద్రతీరానికి నిమజ్జనానికి తరలివెళ్ళారు. ప్రజలు ఆసక్తిగా తిలకించారు. అదేవిధంగా యూనియన్ బ్యాంకువద్ద శిష్టా పాండురంగయ్య పంతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద నవరాత్రి వేడుకల నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించి సముద్రతీరానికి నిమజ్జనానికి తరలి వెళ్ళారు అంకమ్మ మహలక్ష్మమ్మ ,సాయిబాబా దేవస్థానాలతో పాటు వేణుగోపాళస్వామి, శివాలయం తదితర దేవస్థానాల్లో దసరా నవరాత్రి వేడుకలు గ్రామోత్సవం నిర్వహించారు.

సాయిబాబా ఆలయంలో మాలకొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి బుచ్చేశ్వర రావు, పృథ్వి లలిత మోహన్, స్థానిక తెదేపా, భాజపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

- కావూరివారిపాలెంలో.... మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవాలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పర్వదినాన విజయాలను చేకూర్చే అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడిపంటలతో పచ్చగా ఉండాలని, సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పణ

విశాలాంధ్ర-గిద్దలూరు : దేవస్థాన కమిటీ ఆహ్వానం మేరకు గిద్దలూరు పట్టణ ముస్లింలు అమ్మవారికి సారే సమర్పణ చేశారు. కుల మతాలకతీతంగా సమాజంలో అందరూ సమానత్వంగా సౌభ్రాతృత్వంగా సోదర భావజాలంతో మెలగాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే సాంప్రదాయాన్ని భావితరాలకు చాటడానికి ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్టుగా సున్ని జమయత్ అంజుమన్ కమిటి అధ్యక్షులు దూదేకుల హజరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు తాలూకా ప్రభుత్వ చీఫ్ ఖాజీ షేక్ నాయబ్ రసుల్ పాల్గొన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపేట గ్రామానికి చెందిన జమాల్ ఖాద్రీ గారు, నరవ బయినపల్లి గ్రామానికి చెందిన కౌలూరి ఖాసీం ఖాద్రీ , కొండపేట గ్రామానికి చెందిన షేక్ ఖాసిం వలి ఖాద్రి , గిద్దలూరు పట్టణం నికి చెందినా నాయబ్ ఖాజా ఖాద్రి, నబీ రాజా,పటాన్ షుకుర్ ఖాన్, కౌన్సిలర్ చంద్రశేఖర్ , కౌన్సిలర్ నాగేశ్వరరావు, షేక్ జాఫర్ బై, నాగేంద్ర, సన్నీ, దస్తగిరి, గిద్దలూరు మద్దిలేటి, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పెట్లూరు 'పల్లె పండుగ'

పాల్గొననున్న మంత్రి డోల

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని పెట్లూరు గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొంటారని గ్రామ సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీ రాణి బాబురావు ఆదివారం తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమానికి హాజరైన మంత్రి స్వామి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

చీరాల సర్కిల్‌లో 452 టెండర్లు దరఖాస్తులు

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలోని చీరాల,వేటపాలెం, చినగంజాం ,కారంచేడు ప్రాంతాలలోని మొత్తం 24 మద్యం దుకాణాలకు గాను ప్రభుత్వం నిర్ణయించిన గడువు ముగిసే సమయానికి ఆన్లైన్ ,అఫ్ లైన్ విధానాలలో మొత్తం 452 టెండర్లు ధాఖలైనట్లు చీరాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు స్పష్టం చేశారు .ఇందులో 41 టెండర్లు అఫ్ లైన్ లో మిగిలిన 410 టెండర్లు ఆన్లైన్‌లో ధాఖలైనట్లు తెలియజేశారు.తద్వారా ప్రభుత్వానికి కేవలం చీరాల ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో తొమ్మిది కోట్ల నలబై లక్షల రూపాయల ఆదాయం చేకూరింద న్నారు.నేటితో టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని అక్టోబర్ 14 వ తేదీన జిల్లా కేంద్రమైన బాపట్లలో ఉన్నతాధికారులు,మద్యం టెండర్ దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ పద్ధతి మద్యం దుకాణాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

టీడీపీ నేతను కలిసిన పూసల కాలనీవాసులు

విశాలాంధ్ర-పామూరు : మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులును స్థానిక పూసల కాలనీ వాసులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూసల కాలనీలో రోడ్లు మొదలగు మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురి అవుతున్నాము. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకా రంతో మా సమస్యలకు పరిష్కారం చూపాలని యారవ శ్రీని వాసులును పూసల కాలనీవాసులు కోరారు. టిడిపి నాయకులు మితికాల నారాయణ, గువ్వల నరసింహులు, రాజాలు ఉన్నారు.